ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 3 | సంచిక: 322 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 2 మార్చి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## పశ్చిమాసియాలో పూర్తిస్థాయి
# యుద్ధ పరిస్థితులు

**ఇజ్రాయెల్, గల్ఫ్ దేశాలపై విరుచుకుపడిన ఇరాన్**

**గల్ఫ్ దేశాల్లోని 27 అమెరికా స్థావరాలపై దాడులు**

**ఇజ్రాయెల్‌లో 8 మంది మృతి, 28 మందికి గాయాలు**

**ముగ్గురు అమెరికా జవాన్లు బలి, ఐదుగురికి గాయాలు**

**ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించిన అమెరికా, ఇజ్రాయెల్**

**వందలాది మంది మరణించారని ప్రకటించిన ఇరాన్**



**టెహ్రాన్/దుబాయ్/జెరూసలేం మార్చి 1 (ప్రభాత ఉదయం)**

ఇజ్రాయెల్, అమెరికా సంయుక్త దాడులకుతోడు తమ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్య పట్ల ఇరాన్ ప్రతీకారంతో రగిలిపోతోంది. ఇజ్రాయెల్‌తోపాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా నిప్పుల వర్షం కురిపిస్తోంది. శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం దాకా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ)లోని పలు ప్రాంతాలపై క్షిపణులు ప్రయోగించింది.

దుబాయ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ప్రఖ్యాత బుర్జ్ అల్ అరబ్ హోటల్‌తో పాటు పలు ప్రాంతాలపై దాడులకు దిగింది. డ్రోన్ దాడిలో హోటల్‌లో స్వల్పంగా మంటలు చెలరేగాయని, వెంటనే ఆర్పేశామని, ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని దుబాయ్ ప్రభుత్వం ప్రకటించింది. జెబెల్ అలీ ఓడరేవులోని ఓ బెర్త్‌లో మంటలు వ్యాపించినట్లు తెలిపింది. ఇరాన్ దాడుల్లో మొత్తం నలుగురు గాయపడినట్లు వెల్లడించింది. వారికి తక్షణమే వైద్య చికిత్స అందించామని పేర్కొంది.

యూఏఈలో శనివారం రాత్రంతా సైరన్ల మోత వినిపించింది. పవిత్ర రంజాన్ మాసం కావడంతో జనం రాత్రి మేల్కొనే ఉన్నారు. అబుదాబీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుపై జరిగిన దాడిలో ఒకరు మరణించారు. ఏడుగురు గాయపడ్డారు. అయితే, ఈ దాడిని అబుదాబీ ప్రభుత్వం ఇంకా ధ్రువీకరించలేదు. దోహాలో డజనుకు పైగా పేలుళ్లు సంభవించాయి. అమెరికా నౌకలకు మందుగుండు సరఫరా చేసే నౌకపైనా ఇరాన్ దాడి చేసింది. శనివారం బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో మృతుల సంఖ 185కు పెరిగినట్టు ఇరాన్ తెలిపింది.

**ఇరాన్ క్షిపణులు, డ్రోన్ల ధ్వంసం**

మరోవైపు యూఏఈ సైన్యం ఎదురు దాడికి దిగుతోంది. ఇరాన్ ప్రయోగిస్తున్న క్షిపణులు, డ్రోన్లను నేలమట్టం చేస్తోంది. 165 బాలిస్టిక్ క్షిపణులు, 541 డ్రోన్లను కూల్చివేసినట్లు ..మిగతా 2లో

## గల్ఫ్‌లో ఉన్న తెలుగువారికి సీఎం
# అప్రమత్తత సూచనలు

**భారత ఎంబసీల మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని పిలుపు**

**కేంద్రంతో సమన్వయం.. అవసరమైతే ప్రత్యేక చర్యలు**

**తెలంగాణ ప్రజల భద్రతకే తొలి ప్రాధాన్యం: సీఎం**

**హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం)**



ఇరాన్ తో పాటు గల్ఫ్ ప్రాంతాల్లో ఉన్న తెలుగు ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సూచించారు. యుద్ధం కొనసాగుతున్నట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో భద్రతా మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఆయా దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు జారీ చేసే సూచనలు, హెచ్చరికలను ఎప్పటికప్పుడు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు ఎదురైతే తెలుగు ప్రజలను సురక్షితంగా రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటుందని అన్నారు.

ఇరాన్ , ఇతర గల్ఫ్ దేశాల్లో ఉన్న తెలంగాణ వాసుల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తున్నదని తెలిపారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులను అప్రమత్తం చేశారు. ఆయా దేశాల్లో ఉన్న భారత ఎంబసీలు, కాన్సులేట్లతోనూ సంప్రదింపులు జరపాలని ఆదేశించారు. తెలంగాణ ప్రజల భద్రత రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రతి ఒక్కరూ సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ని స్వయంగా
# పర్యవేక్షించిన ట్రంప్!



**ఫ్లోరిడా, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

ఇరాన్‌పై అమెరికా చేపట్టిన ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వయంగా పర్యవేక్షించారు. సాధారణంగా హైవేల్యూ టార్గెట్లపై జరిగే దాడులే అమెరికా అధ్యక్షుడి కనుసన్నల్లో జరుగుతాయి. తాజాగా ట్రంప్ పర్యవేక్షణకు సంబంధించిన చిత్రాలను శ్వేతసౌధం విడుదల చేసింది. ఫ్లోరిడాలోని పామ్‌బీచ్‌లోని ట్రంప్ స్వగృహం మార్ ఎ లాగో రిసార్ట్‌లోని ఆయన రివ్యూ చేస్తుండగా తీసిన ఫొటో ఇది. ట్రంప్‌తో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఆర్మీ కీలక జనరల్స్ సూసీ విల్లీస్, డాన్ కెయిన్ తదితరులు కూడా అక్కడే ఉన్నారు. మరోవైపు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా వార్ రూమ్‌లో పరిస్థితిని పర్యవేక్షిస్తున్న చిత్రాన్ని శ్వేతసౌధం పోస్టు చేసింది. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు సౌదీ, ఇజ్రాయెల్ సహా ఇతర గల్ఫ్ నేతలతో కూడా టచ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. అమెరికా చేపట్టిన ‘ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ’తోపాటే.. ఇజ్రాయెల్ కూడా ‘ఆపరేషన్ రోర్ ఆఫ్ ది లయన్’ చేపట్టిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ కన్ను మూసిన విషయాన్ని టెహ్రాన్ ఇప్పటికే ధ్రువీకరించింది.

**అధ్యక్షుడు చెప్పారు.. మేం చేశాం..!**

అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సాహసోపేతమైన చర్యలు తీసుకోవాలని తమను ఆదేశించినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. ఆయన కోరినట్లుగానే తాము వ్యవహరించినట్లు ఎక్స్‌లో పోస్టు చేసింది. ‘ఇరాన్ నుంచి తలెత్తే ముప్పు నుంచి అమెరికా ప్రజలను కాపాడటమే మా లక్ష్యమని అధ్యక్షుడు చెప్పారు. ఈ క్రమంలో సాహసోపేతమైన ఆపరేషన్లు చేపట్టామని ఆదేశించారు. ఆ మేరకు సెంట్‌కామ్ దళాలు ఇరాన్‌ను కోలుకోలేని విధంగా దెబ్బతీశాయి” అని పేర్కొంది.

# బదులు తీర్చుకుంటాం
ఇరాన్ హెచ్చరిక 2లో..

# మరో రెండేళ్లు ఓపిక పట్టండి.. మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా



**మూసీ దండి మార్చ్‌లో పాల్గొన్న కేటీఆర్**

**బాధితులకు అండగా ఉంటామని భరోసా**

**హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం)**


రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాష్ట్రంలో బుల్డోజర్ రాజ్యం నడుస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఇండ్లను కూలగొట్టడం భూములను అమ్మడం, రియల్ ఎస్టేట్ బ్రోకర్ దందా చేయడం ఇదే రేవంత్ రెడ్డి పరిపాలన అని విమర్శించారు. మూసి పేరిట తాను చేస్తున్న స్కామ్ కోసం వేలాదిమంది ఇండ్లను రేవంత్ కూలకొడుతున్నారని మూసి బాధితులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. హైదరాబాద్‌లో మూసీ బాధితుల కోసం నిర్వహించిన ‘మూసీ దండి మార్చ్’ పాదయాత్రలో కేటీఆర్ పాల్గొన్నారు. మూడున్నర కిలోమీటర్ల పాటు ..మిగతా 2లో

# మహారాష్ట్రలో ఘోర విషాదం

**ఫ్యాక్టరీలో భారీ పేలుడు.. 17 మంది మృతి**


**ఆదివారం తెల్లవారుజామున భారీ పేలుడు-**

**18 మందికి గాయాలు- దర్యాప్తునకు ఆదేశించిన ప్రభుత్వం**



**నాగ్‌పూర్ మార్చి 1 (ప్రభాత ఉదయం)**

మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. నాగ్‌పూర్ జిల్లాలోని పేలుడు పదార్థాల తయారీ కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 17 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరో 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జిల్లాలోని కాటోల్ తహసీల్ పరిధిలోని రౌల్‌గావ్ గ్రామంలో ఉన్న ఎస్‌బీఎల్ ఎనర్జీ లిమిటెడ్ పేలుడు పదార్థాల తయారీ యూనిట్‌లో ఆదివారం తెల్లవారుజామున ఘటన జరిగింది. ఉదయం 7 నుంచి 7.15 గంటల మధ్య డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించినట్లు అధికారులు ..మిగతా 2లో



## తెలంగాణలో రికార్డు స్థాయిలో
# 6,267 మెగావాట్ల విద్యుత్ డిమాండ్

**చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ నమోదు**

**హైదరాబాద్, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

వేసవి ప్రారంభంలోనే రాష్ట్రంలో విద్యుత్ వినియోగంలో సరికొత్త రికార్డులు నమోదవుతున్నాయి. టీజీఎన్‌పీడీసీఎల్ చరిత్రలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా శనివారం గరిష్ట విద్యుత్ డమాండ్ 6,057 మెగావాట్లు నమోదు కాగా ఆదివారానికి ఆ రికార్డు చెరిగిపోయింది. తాజాగా ఇవాళ చరిత్రలోనే అత్యధిక గరిష్ట విద్యుత్ డిమాండ్ 6,267 మెగావాట్లు నమోదైనట్లు సీఎండీ ..మిగతా 2లో

# పశ్చిమాసియాలో పూర్తిస్థాయి
# యుద్ధ పరిస్థితులు

మొదటి పేజీ తరువాయి...

యూఏఈ రక్షణ శాఖ ప్రకటించింది. తమ గగనతల రక్షణ వ్యవస్థ చురుగ్గా పని చేస్తున్నట్లు వెల్లడించింది. దుబాయ్ పేలుళ్లతో దద్దరిల్లింది. దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం, నౌకాశ్రయం కూడా బాంబు దాడుల్లో దెబ్బ తిన్నాయి. అబుదాబీలో పాఠశాలలను మంగళవారం దాకా మూసివేస్తూ ఆదేశాలిచ్చారు. ఘర్షణల నేపథ్యంలో పశ్చిమాసియా అంతటా విమానాల రాకపోకలకు తీవర అంతరాయం ఏర్పడింది.

పెద్ద సంఖ్యలో విమానాలు రద్దవుతున్నాయి. దాంతో ఎయిర్‌పోర్టుల్లో జనం పడిగాపులు కాస్తున్నారు. ఇరాన్ దాడుల్లో ఇప్పటిదాకా ముగ్గురు అమెరికా సైనికులు మరణించారని, 58 మంది గాయపడ్డారని ఆ దేశ రక్షణ శాఖ వెల్లడించింది. కువైట్‌పై ఇరాన్ ఇప్పటివరకు 97 బాలిస్టిక్ క్షిపణులు, 283 డ్రోన్లు ప్రయోగించింది. ముగ్గురు కువైట్ సైనికులు గాయపడ్డారు. ఇరాన్‌కు చెందిన 49 డ్రోన్లను మధ్యలోనే అడ్డుకున్నామని జోర్డాన్ ప్రకటించింది. ఇరాన్ క్షిపణులు, డ్రోన్లను విజయవంతంగా నిర్వీర్యం చేసినట్లు బహ్రెయిన్, ఖతార్ సైతం తెలియజేశాయి.

**ప్రార్థనా మందిరంపై ఇరాన్ దాడి**

ఇజ్రాయెల్‌పై ఇరాన్ వైమానిక దాడులు ఆదివారం సైతం కొనసాగాయి. ముఖ్యంగా సెంట్రల్ ఇజ్రాయెల్, అక్కడి రక్షణ రంగ సంస్థలు తదితరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. డజన్ల సంఖ్యలో రాకెట్లు ప్రయోగించింది. ఇజ్రాయెల్‌లో బెయిత్ షెమేశ్‌లోని ఓ ప్రార్థనా మందిరంపై ఇరాన్ సైన్యం క్షిపణిని ప్రయోగించడంతో కనీసం ఎనిమిది మరణించారు. నాలుగేళ్ల బాలుడు సహా 28 మందికి పైగా గాయపడ్డారు. జెరూసలేంకు 35 కిలోమీటర్ల దూరంలో ఆదివారం ఈ ఘటన జరిగింది. దీంతో ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో మరణాల సంఖ్య 10కి చేరుకుంది. క్షతగాత్రుల సంఖ్య 120కి చేరింది. అలాగే ఇరాన్ దాడుల్లో ఇజ్రాయెల్‌లో పదుల సంఖ్యలో నివాస గృహాలు దెబ్బతిన్నాయి.

పశ్చిమాసియాలో అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడులు ఆగడం లేదు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతర్ తదితర దేశాల్లోని 27 సైనిక స్థావరాలపై దాడులు చేసినట్టు ఇరాన్ పేర్కొంది. ఇరాన్ దాడుల్లో అమెరికా సైన్యానికి ప్రాణనష్టం వాటిల్లుతోంది. ముగ్గురు జవాన్లు మరణించగా, ఐదుగురు తీవ్రంగా గాయపడినట్లు అమెరికా మిలటరీ ప్రకటించింది. మరోవైపు కల్లోలిత పశ్చిమాసియాలోని తమ



పౌరులను స్వదేశానికి తరలించడానికి ఇతర దేశాలు ఏర్పాట్లు చేస్తున్నాయి.

**ప్రతీకారం తప్పదు: ఇరాన్**

ఖమేనీని పొట్టనపెట్టుకున్న శత్రువులను ప్రాణాలతో విడిచిపెట్టబోమని ఇరాన్ తేల్చిచెప్పింది. శత్రువులు రెడ్ లైన్ దాటేశారని, అందుకు వారు మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ పార్లమెంటరీ అధికార ప్రతినిధి మొహమ్మద్ బాఘేర్ కాలిబాఫ్ ఆదివారం స్పష్టంచేశారు. ఈసారి కోలుకోలేని విధంగా గట్టిగా దెబ్బకొడతామని, ఖమేనీ మృతికి తప్పనిసరిగా ప్రతీకారం తీర్చుకుంటామని అమెరికా, ఇజ్రాయెల్‌లను హెచ్చరించారు.

**9 యుద్ధ నౌకల్నిముంచేశాం:ట్రంప్**

ప్రతీకారం తీర్చుకుంటామన్న ఇరాన్ చేసిన హెచ్చరికను అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొట్టిపారేశారు. తమపై ఎదురుదాడి ఆలోచన వెంటనే మానుకోవాలని హెచ్చరించారు. ప్రతిదాడులకు దిగితే గతంలో ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో బుద్ధి చెప్తామన్నారు. అమెరికా వైపు కన్నెత్తి చూస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఆదివారం 9 ఇరాన్ యుద్ధ నౌకల్ని ముంచేసినట్టు అ్యధ్యక్షుడు వెల్లడించారు. నేవీ ప్రధాన కార్యాలయాన్నీ తీవ్రంగా దెబ్బ తీశామని చెప్పారు.

**టెహ్రాన్‌లో పేలుళ్ల మోత**

అమెరికాఉఇజ్రాయెల్ సైన్యాలు ఇరాన్‌పై దాడులు ఉధృతం చేశాయి. ఆదివారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డాయి. రాజధాని టెహ్రాన్‌లో పెద్ద ఎత్తున పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. నగరంలో ఎక్కడ చూసినా బాంబుల మోతలే విన్పించాయి. పేలుళ్ల నుంచి పెద్ద ఎత్తున వెలువడుతున్న పొగలు సుదూరాల దాకా వ్యాపిస్తున్నాయి. ఇరాన్ గుండెకాయపై దాడి చేశామని ఇజ్రాయెల్ ప్రకటించింది. ఇరాన్‌పై దాడులు ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కట్జ్ తేల్చిచెప్పారు. ఇరాన్‌లోని పలు ఇతర నగరాలపై కూడా దాడులు తీవ్రస్థాయిలో కొనసాగాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడుల్లో దేశవ్యాప్తంగా కొన్ని వందల మంది మరణించినట్టు ఇరాన్ పేర్కొంది. పలు నగరాల్లో భవన శిథిలాల నుంచి మృతదేహాలను వెలికితీస్తున్న దృశ్యాలు వైరల్‌గా మారాయి.

# మహారాష్ట్రలో ఘోర విషాదం

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు.సహాయక చర్యలు చేపట్టిన అధికారులుపేలుడు తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే, ఫ్యాక్టరీ భవనం పూర్తిగా ధ్వంసమై శిథిలాలు సుమారు 500 నుంచి 700 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడింది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఉన్న స్థానికులు భయాందోళనలకు గురయ్యారు. పేలుడు తర్వాత అక్కడ భారీ అగ్ని ప్రమాదం కూడా చెలరేగింది. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది సుమారు నాలుగు గంటల పాటు తీవ్రంగా శ్రమించారు. అనంతరం మంటలను అదుపులోకి తెచ్చి సహాయక చర్యలను వేగవంతం చేశారు.

**మృతుల్లో ఎక్కువ మంది మహిళలే**

పోలీసుల ప్రకారం, ఘటనాస్థలంలో పనిచేస్తున్న కార్మికుల్లో 17 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళా కార్మికులే ఉన్నట్లు తెలుస్తోంది. మరో 18 మంది తీవ్ర గాయాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని తక్షణమే నాగ్‌పూర్ నగరంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.ప్రమాదం జరిగిన వెంటనే జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ హర్ష్ పొద్దార్ సహ ఉన్నతాధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

సహాయక చర్యలకు ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి శిథిలాల మధ్య చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు చర్యలు చేపట్టాయి. అదేవిధంగా పేలుడు పదార్థాల భద్రతను పర్యవేక్షించే సంబంధిత విభాగాల బృందాలు కూడా ఘటనాస్థలానికి చేరుకున్నాయి. ఆ ఫ్యాక్టరీలో గనుల పరిశ్రమలు, మౌలిక వసతుల ప్రాజెక్టుల కోసం అవసరమైన పారిశ్రామిక పేలుళ్లు, డిటోనేటర్లు, అనుబంధ ఉత్పత్తులు తయారు చేస్తారు. డిటోనేటర్ ప్యాకింగ్ యూనిట్‌లో ఏదైనా సాంకేతిక లోపం లేదా నిర్లక్ష్యం కారణంగా ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. అయితే అసలు కారణం ఏమిటన్నది దర్యాప్తు అనంతరం స్పష్టమవుతుందని తెలిపారు.

**మొత్తం సీల్**

రాష్ట్ర ప్రభుత్వం ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. మృతులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చింది. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించింది. అలాగే ప్రమాదానికి గల కారణాలపై సవివర విచారణకు ఆదేశాలు జారీ చేసింది. ఘటన అనంతరం ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాన్ని పూర్తిగా సీల్ చేశారు. అనుమతి లేకుండా ఎవ్వరినీ అక్కడికి వెళ్లనివ్వడం లేదు.

అయితే ఘటనపై సీఎం దేవేంద్ర ఫడణవీస్ స్పందించారు. పేలుడు సంఘటన చాలా దురదృష్టకరమని తెలిపారు. "నేను స్థానిక పరిపాలనతో నిరంతరం సంప్రదిస్తున్నాను. జిల్లా కలెక్టర్, పోలీసు సూపరింటెండెంట్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా ఘటనా స్థలంలో ఉన్నాయి. 'హజుూా', 'ఐ×ూఁ' బృందాలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఇప్పటివరకు 17 మంది మరణించారు. 18 మంది గాయపడ్డారు. గాయపడిన వారిని వెంటనే నాగ్‌పూర్‌కు తరలించారు. వారు త్వరగా కోలుకోవాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నాను. ఈ సంఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాం" అని తెలిపారు.



## మరో రెండేళ్లు ఓపిక పట్టండి..
# మూసీ బాధితులకు కేటీఆర్ భరోసా

మొదటి పేజీ తరువాయి...

అనేకమంది బాధితులను కలుస్తూ ముందుకు సాగారు. ఆ తర్వాత మధు పార్క్ రిడ్జ్ అపార్ట్‌మెంట్ దగ్గర జరిగిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. ఒక్క రెండు సంవత్సరాల పాటు మూసీ బాధితులు తమ భూములను, అపార్ట్‌మెంట్లను కాపాడుకునేందుకు ప్రయత్నం చేయాలని, ఈ పోరాటంలో భారత రాష్ట్ర సమితి వారికి అండగా ఉంటుందని, తిరిగి కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మూసీ కోసం ఎవరి భూములు, ఇళ్లు పోకుండా చూస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. అపార్ట్‌మెంట్ వాసులు, కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరూ ఎన్ని రకాలుగా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేసినా వేడుకున్నా చివరికి పసిపాపల పట్ల కనికరం చూపాలని కోరినా.. కర్కశంగా ఇళ్లను ఖాళీ చేయిస్తూ బెదిరింపులకు దిగుతూ విధ్వంసానికి పాల్పడుతున్నదని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇప్పటికే అద్భుతమైన ప్రగతి భవన్ సిద్ధంగా ఉన్నా దాన్ని కాదని చెప్పి 200 కోట్ల రూపాయలతో తనకంటూ ఒక నివాసం నిర్మించుకుంటున్నారని ఆరోపించారు.

**కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా?**

అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో వందల మంది ఇళ్లు కూలగొట్టిన రేవంత్ రెడ్డి.. అటు రామగుండం, మహబూబ్ నగర్, ఖమ్మం వంటి ప్రాంతాల్లో ప్రతి ఒక్కరికీ ఇబ్బంది కలిగేలా వారి జీవితాలను చిన్నాభిన్నం చేసేలా ఇళ్లు కూలగొడుతున్నారన్నాన్నారు. కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారాల కోసం తన అనుచరులకు, అన్నదమ్ములకు, కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు ఇవ్వడం కోసం మూసీ పేరుతో భారీ స్కామ్ కు తెరలేపారని, ఇందుకోసం పేదల ఇళ్లను పణంగా పెడుతున్నారన్నారని ఆరోపించారు. గతంలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేవలం 16 వేల కోట్ల రూపాయలతోనే మూసీ సుందరీకరణ కార్యక్రమాన్ని ఒక్క ఇల్లు కూడా పోకుండా డీపీఆర్ ని కూడా సిద్ధం చేశామన్నారు. ఈరోజు మూసీ బఫర్ జోన్‌కి సంబంధించి రకరకాల మాటలు చెప్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోజు అధికారంలో ఉన్నప్పుడు ఇదే అపార్ట్‌మెంట్లకు పర్మిషన్ ఇచ్చిందన్నారు. మరి అలాంటి అధికారులపై ఆనాడు అనుమతులు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులను చెప్పుతో కొట్టాలా అని కేటీఆర్ ప్రశ్నించారు.

**బెదిరింపులకు దిగడం మానండి:**

మూసీలో ఇళ్లు ఉన్నాయని అబద్ధాలు చెప్తూ పేదల ఇళ్లను ధ్వంసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన సొంత మంత్రులు, తమ పార్టీ ప్రజా ప్రతినిధులకు ఉన్న ఫార్మ్‌హౌస్‌లు, విల్లాలను, ఇళ్లను ఎందుకు ముట్టుకోవడం లేదన్నారు. రాష్ట్రాన్ని ఒక రియల్ ఎస్టేట్ బ్రోకర్ నడుపుతున్నాడని, అందుకే ఇన్ని రకాల ఇబ్బందులు వస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి లాంటి భూ బకాసురుడి నుంచి, ఈ బ్రోకర్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని కేటీఆర్ పిలుపునిచ్చారు. మూసీ బాధితుల కోసం భారత రాష్ట్ర సమితి అన్ని రకాలుగా అండగా ఉంటుందని కేటీఆర్ తెలిపారు. వీరికి సంబంధించిన న్యాయ పోరాటంలోనూ పార్టీ అండగా ఉంటుందని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి మూసీ ప్రాజెక్టు కోసం వేలమంది ఇళ్లను కూల్చడం ఆపేయాలని, మరోవైపు తమ ఎమ్మెల్యేలను, నాయకులను పంపి బెదిరింపులకు దిగడం మానేయాలని కేటీఆర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న బెదిరింపులకు, ఇండ్లకు బదులు డబ్బులు ఇస్తామని మోసం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాలకు లొంగకుండా ఐక్యంగా ముందుకు సాగాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## తెలంగాణలో రికార్డు స్థాయిలో
# 6,267 మెగావాట్ల విద్యుత్ డిమాండ్

మొదటి పేజీ తరువాయి...

కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు. దీంతో నిన్న నమోదైన హై పీక్ డిమాండ్ కొన్ని గంటల వ్యవధిలోనే అధిగమించిపోయింది. ఈ పరిణామం ఎన్‌పీడీసీఎల్ చరిత్రలో మైలురాయిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఇది సంస్థ ముందస్తుగా తీసుకున్న ప్రణాళికాబద్ధమైన చర్యల ఫలితమని స్పష్టం చేశారు. రోజురోజుకు ఎండలు పెరుగుతుండటంతో విద్యుత్ డిమాండ్ విపరీతంగా పెరుగుతోందని తెలిపారు. అయినప్పటికీ, ఎలాంటి అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. డిమాండ్ ఎంత పెరిగినా సరఫరాలో అంతరాయం రాకుండా విద్యుత్ అందించేందుకు సంస్థ పూర్తిగా సమాయత్తమై ఉందని సీఎండీ పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఉన్నతాధికారుల పర్యవేక్షణ, దిశానిర్దేశంతో వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. వచ్చే వేసవిలో డిమాండ్ మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని, అందుకు సంస్థ పూర్తిగా సిద్ధంగా ఉందని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా చర్యలు తీసుకుంటున్నామని సీఎండీ వివరించారు.

# బదులు తీర్చుకుంటాం

**న్యూఢిల్లీ, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ చర్యను ఇరాన్ తీవ్రంగా పరిగణించింది. కచ్చితంగా బదులు తీర్చుకుంటామని హెచ్చరించింది. ఖమేనీ మృతికి సరైన సమాధానం చెప్పకుండా వదిలిపెట్టేది లేదని ఇరాన్ క్యాబినెట్ పేర్కొంది. ఖమేనీ మృతిపై ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ సంతాపం తెలిపింది. తమ సుప్రీం నేతను చంపిన వారికి కఠిన శిక్ష విధిస్తామని.. చరిత్రలో ఎన్నడూ చూడని భయంకరమైన దాడులు ఏ క్షణాల్లోనైనా జరగొచ్చని హెచ్చరించింది. ఇజ్రాయెల్, యూఎస్ స్థావరాల లక్ష్యంగా భారీ ఆపరేషన్ చేపట్టేందుకు ఐఆర్‌జీసీ సిద్ధమైనట్లు అక్కడి మీడియా వెల్లడించింది. ఇక, అమెరికా- ఇజ్రాయెల్ దాడుల్లో ఖమేనీ కీలక సలహాదారులు అలీ షంఖానీతో పాటు ఐఆర్‌జీసీ చీఫ్ మహమ్మద్ పాక్‌పౌర్ ప్రాణాలు కోల్పోయారని తాజాగా ఇరాన్ ధ్రువీకరించింది. ఈ క్రమంలో ఐఆర్‌జీసీ తన కొత్త కమాండర్-ఇన్-చీఫ్‌ను



నియమించింది. మాజీ రక్షణ మంత్రి అహ్మద్ వాహిదీకి ఆ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు ప్రకటించింది.

# 27 అమెరికా స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు..
## దద్దరిల్లిన పశ్చిమాసియా

**న్యూఢిల్లీ, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

తమ సుప్రీం లీడర్ ఖమేనీ మృతి నేపథ్యంలో ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తాజాగా పశ్చిమాసియాలోని 27 అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా క్షిపణులు, డ్రోన్లతో ప్రతిదాడులకు దిగింది. దీంతో పలు దేశాల్లో భారీగా పేలుళ్లు జరిగాయి. ఇరాన్‌కు చెందిన ఐఆర్‌జీసీ దళాలు నిన్నటి నుంచి ఆరోసారి పశ్చిమాసియాలోని అమెరికా స్థావరాలపై దాడులు నిర్వహించాయి.

మొత్తం 27 బేస్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఐఆర్‌జీసీ వెల్లడించింది. వీటిలో ఇజ్రాయెల్‌లోని టెల్ నోఫ్ ఎయిర్ బేస్, ఇజ్రాయెల్ ఆర్మీ ప్రధాన కార్యాలయం హాకిర్యా కూడా ఉన్నాయి. దీంతోపాటు ఇజ్రాయెల్‌లోని రక్షణరంగ ఫ్యాక్టరీలను కూడా ఇరాన్ టార్గెట్ చేసుకుంది. ఖతార్ గగనతలం ఆదివారం ఉదయం 7.30 సమయంలో పేలుళ్లతో దద్దరిల్లింది. దాని రాజధాని దోహాలో మొత్తం 11 పేలుళ్లు జరిగాయి. మరోవైపు ఇజ్రాయెల్ వ్యాప్తంగా సైరన్లు మోగుతూనే ఉన్నాయి.

దుబాయ్‌లో మూడు భారీ పేలుళ్లు సంభవించాయి. ఉదయం 8.15 సమయంలో ఇవి చోటు చేసుకున్నాయి. ఇరాన్ ప్రయోగించిన ఆయుధాలను ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు గగనతలంలోనే పేల్చిసినట్లు తెలుస్తోంది. శకలాలు కూలడంతో దుబాయ్‌లో అత్యంత రద్దీగా ఉండే జబిల్ అలీ పోర్టులో భారీగా



మంటలు చెలరేగాయి. మరోవైపు అమెరికా నౌకలకు మందుగుండు సరఫరా చేసే ఎంఎస్‌పీ షిప్‌పై నాలుగు డ్రోన్లతో దాడి చేసినట్లు ఇరాన్ ప్రకటించింది. దీనిని ఆపరేషన్ ట్రూ ప్రామిస్‌లో భాగంగా చేపట్టినట్లు వెల్లడించింది.

ఇరాన్ దాడుల నేపథ్యంలో బహ్రెయిన్ కూడా ప్రజలను అప్రమత్తం చేసింది. సైరన్లు మోగిన వెంటనే సమీపంలోని సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించింది. ఇరాక్‌లోని ఇర్బిల్ ఎయిర్ పోర్టుపై దాడి జరిగింది. దీంతో భారీగా పొగ, మంటలు వ్యాపించాయి. బాగ్దాద్‌లోని గ్రీన్ జోన్ సమీపంలో తీవ్ర ఆందోళనలు చెలరేగాయి. ఇరాన్ అధినేత ఖమేనీ మృతి నేపథ్యంలో ఇవి తలెత్తాయి.

# ఘనంగా బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి

# పి కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు



భారీ గజ మాల తో పి కార్తీక్ రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న బి ఆర్ ఎస్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి



కార్తీక్ రెడ్డి కి కేక్ తినిపిస్తున్న శీలం తిరుపతి రెడ్డి



కార్తీక్ రెడ్డి కి కేక్ తినిపిస్తున్న నోముల రాము యాదవ్



గగన్ పహాడ్ సత్యం శివం సుందరం గోశాల లో గోమాత కు మేత తినిపిస్తున్న పి కార్తీక్ రెడ్డి. చిత్రంలో బి ఆర్ ఎస్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి

**బుద్వేల్, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జి పి కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం గగన్ పహాడ్ లోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీఆర్ఎస్ రాజేంద్రనగర్ సర్కిల్ నాయకులు శీలం తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. అనంతరం సత్యం శివం సుందరం గోశాల లో గోవులకు మేత వేసి గోమాతకు పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజేంద్రనగర్, చేవెళ్ల నియోజకవర్గాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక్ రెడ్డిని సన్మానించి ఆయన చేత కేక్ లు కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. రాజేంద్రనగర్ మాజీ కార్పొరేటర్ ఏ అర్చన జయప్రకాశ్, సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి , పోరెడ్డి ధర్మారెడ్డి, ఎర్రోళ్ల యాదయ్య, రాజేంద్రనగర్, అత్తాపూర్, మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు చెట్టిగారి నరేందర్ రావు, ఎస్ వెంకటేశ్, గుమ్మడి కుమార్, అక్కెం రాఘవేందర్ యాదవ్, ఎడ్లకాడి సూర్యం, దుంబాల ఉమారెడ్డి. వీర్లపల్లి నవీన్ కుమార్, సదాల వెంకట్ రెడ్డి, పచ్చ శ్రీనివాసులు, ప్రొఫెసర్ కోరని రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



పీ కార్తీక్ రెడ్డి కి కత్తిని బహుకరించిన తెలంగాణ ఉద్యమ నాయకుడు ఎర్రోళ్ల యాదయ్య



కార్తీక్ రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ యువత అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్



రాజేంద్రనగర్ లో కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలలో పోరెడ్డి ధర్మారెడ్డి, తదితరులు



కార్తీక్ రెడ్డి కి జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న దుంబాల ఉమా రెడ్డి, పచ్చ శ్రీనివాసులు



స్వంత భవనంలో ఏర్పాటు చేస్తున్న రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# రాజేంద్రనగర్ మహిళా మండలి భవనంలోకి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం



సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

**బుద్వేల్, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

నూతనంగా ప్రభుత్వ కార్యాలయంలోకి మారిన రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ప్రారంభించారు. రాజేం ద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ ఎ అరవింద్ బాబు, సిబ్బంది, డాక్యుమెంట్ రైటర్స్ సంఘం నాయకులు, స్థానిక ప్రజల తో కలసి ఆయన నూతనంగా ప్రభుత్వ భవనంలో ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రభుత్వ భవనాలలోకి మార్చాలని ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. అద్దె భవనంలో కొనసాగుతున్న రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పక్కనే ఉన్న మహిళా మండలి, వార్డు కార్యాలయంలోకి మార్చాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా మండలి భవనంలోకి రాజేంద్రనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మార్చడానికి ఏర్పాట్లు చేసి ఆదివారం నూతన భవనంలోకి కార్యాలయాన్ని మార్చారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నర్సింహ్మాగౌడ్, ప్రధాన కార్యదర్శి జూబేర్, సాయినాడ్, అమరేందర్ రెడ్డి, కోరని క్రాంతి, వేముల రమేశ్, తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ, రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగలారం శ్రీనివాస్, శ్రీ వెంకటేశ్వర వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పలుగుచెరువు మహేశ్. సామ ఇంద్రపాల్ రెడ్డి, ఆర్ శ్రావణ్. వి లలిత్, ఎన్ ధనుంజయ్, టి.ప్రేంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్‌లో నిషాన్ యాత్ర







నిషాన్ యాత్రలో భక్తులు

**బుద్వేల్, మార్చి 1 (ప్రభాత ఉదయం) :**

అత్తాపూర్ లో శ్రీ శ్యామ్ మిత్ర మండల్ ఆధ్వర్యంలో ఫాల్గుణ ఏకాదశి సందర్భంగా సూరజ్‌గఢ్ శ్రీ శ్యామ్ నిశాన్ యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజస్థాన్‌లోని సూరజ్ ఘర్ ధామ్ నుండి తీసుకువచ్చిన ప్రాచీన శ్యామ్ నిశాన్‌ను రాంబాగ్ రామ్ మందిరంలో ప్రతిష్ఠించారు. ఉదయం పూజా కార్యక్రమాల అనంతరం యాత్ర రాంబాగ్ నుంచి ప్రారంభమై పలు ప్రాంతాల గుండా శ్రీ శ్యామ్ మందిర్ కాచిగూడ చేరుకుంది. ఈ యాత్రలో బీజేపీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




# ప్రాపర్టీ టాక్స్ సమస్యలు ఉంటే పరిష్కరించుకోండి

## డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 1(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గృహ నిర్మాణదారులు ప్రాపర్టీ టాక్స్ విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సురేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం సర్కిల్ కార్యాలయంలో ప్రాపర్టీ టాక్స్ పై జిహెచ్ఎంసి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమం ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజలు తమ ఇంటి ప్రాపర్టీ టాక్స్ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని చిత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

# ఘనంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ జన్మదిన వేడుకలు



సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ దంపతులను సన్మానిస్తున్న ఆ శాఖ సిబ్బంది, న్యాయవాదులు



సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ - పద్మ లు



సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న న్యాయవాది కోరని క్రాంతి

**బుద్వేల్, మార్చి 1 (ప్రభాత ఉదయం):**

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్, రాజేం ద్రనగర్ కు చెందిన దేశాల భూపాల్ దంపతులను ఆదివారం ఆ శాఖ ఉద్యోగులు, న్యాయవాదులు ఘనం గా సన్మానించారు. దేశాల భూపాల్ జన్మదినం సందర్భంగా వారి నివాసానికి చేరుకున్న సమాచార హక్కు చట్టం కార్యాలయ సిబ్బంది గజమాలతో ఆయనను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. బీజేపీ దళిత మోర్చ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, న్యాయవాది కోరని క్రాంతి దేశాల భూపాల్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.



# కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్

## యువనేత కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ కోఆప్షన్ సభ్యులు కోలన్ సుభాష్ రెడ్డి

## రాజేంద్రనగర్ బి ఆర్ ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సదాల వెంకటరెడ్డి

**రాజేంద్రనగర్, మార్చి 2(ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం భారత్ రాష్ట్ర సమితి ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ నాయకులు, అభిమానులు కుటుంబ సభ్యులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్కు చెందిన మైలార్దేవ్పల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో డివిజన్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి కార్తీక్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. శివరాంపల్లి కి చెందిన సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు సదాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు, కార్తీక్ రెడ్డి అభిమానులు శ్రీనగర్ కాలనీలోని ఆయన స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో రావిచెట్టి ఆనంద రెడ్డి, బద్దం శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



మైలార్ దేవుపల్లి డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ కేక్ తినిపిస్తున్న కార్తీక్ రెడ్డి



తన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన బి.ఆర్.ఎస్ నాయకులు, అభిమానులకు నమస్కరిస్తున్న కార్తీక్ రెడ్డి

# గాదె ఇన్నయ్య అరెస్టు దుర్మార్గం

మానవత్వాన్ని నేరంగా చూస్తున్నారా?

ఉద్యమ సేవలే పాపమా?

ఆశ్రమ సేవకుడిపై కేసులు ఎందుకు?

జైలులో ఇన్నయ్యబెంగతో కన్నుమూసిన తల్లిదండ్రులు

పేద పిల్లలకు తండ్రిలా నిలిచిన వ్యక్తిని ఎందుకు వేధిస్తున్నారు?

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై ఎమ్మెల్యే పల్లా మండిపాటు

వారి కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది

కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావుతో చర్చిస్తాం

గాదె ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి...

జనగామ జిల్లా ప్రతినిధి, (జఫర్గడ్) మార్చి01 (ప్రభాత ఉదయం)

జనగామ జిల్లా జఫర్గడ్ మండలం సాగరం గ్రామానికి చెందిన గాదె ఇన్నయ్య. తండ్రి సోలోమాన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదివారం గ్రామానికి చేరుకుని మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన సంతాపాన్ని తెలియజేశారు.



గాదె ఇన్నయ్య కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా

అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ 2001 నుంచి తెలంగాణ సాధించే వరకు గాదె ఇన్నయ్యతో పాటు వారి కుటుంబం మొత్తం ఉద్యమంలో మమేకమై పనిచేశారని, వారి తండ్రి మరణం చాలా బాధాకరం అన్నారు. రెండు నెలల క్రితం ఇక్కడికి వచ్చి ఆయనను కలిసాను. ఆశీర్వాదం తీసుకున్నానని. కానీ ఈ రోజు ఆయన లేరు అనడం చాలా దురదృష్టకరమని,

ఇన్నయ్యను రెండు నెలలకు పైగా అక్రమంగా అరెస్ట్ చేసి అనేక కేసులు నమోదు చేయడం దుర్మార్గ చర్య అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పోలీసులు అన్యాయంగా వ్యవహరిస్తున్నారని, ఎవరైనా మావోయిస్టుగా చనిపోతే ఆ ఘటనను ఖండించడం మానవత్వం మాత్రమే అన్నారు.

ఇన్నయ్య అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని. బ్యాక్ పెయిన్‌తో పాటు శారీరకంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ జైలులో ఉంచడం అన్యాయమని ఎమ్మెల్యే విమర్శించారు.

తెలంగాణ ఉద్యమం తర్వాత అనేక మంది పేద పిల్లలకు తండ్రిలా నిలిచి ఆశ్రమం నడుపుతూ సేవ చేస్తున్నారని గుర్తు చేశారు.

ఆశ్రమంలోని పేద పిల్లలకు సహాయం చేస్తుంటే దాతలను కూడా బెదిరించడం దురదృష్టకరం, సమాజంలో అవసరాలు ఉన్నవారికి ప్రభుత్వం చేయలేనప్పుడు మానవత్వంతో ముందుకొచ్చే వారిని ఎందుకు ఇబ్బంది పెడుతున్నారు? అదే పాపమా? అదే నేరమా? అని పిల్లలు అడుగుతున్నారనీ భావోద్వేగంగా చెప్పారు.

ఇన్నయ్య జైలుకు వెళ్లిన తరుణంలో తల్లిదండ్రులు బెంగతో ఇద్దరు కొద్ది రోజుల తేడాతో బెంగతో కన్నుమూయడం మరింత బాధాకరమైన విషయం. ఆ కుటుంబం తెలంగాణ సాధనలో చేసిన త్యాగాలు ఈ ప్రాంతం మొత్తం తెలుసని, బిఆర్ఎస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

అలాగే బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్య మంత్రి కె. చంద్రశేఖర్ రావు, మాజీ మంత్రులు కె.టి. రామారావు, టి. హరీష్ రావులతో మాట్లాడి కుటుంబానికి అవసరమైన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు.

ప్రభుత్వాలు, పోలీసులు ఇప్పటికైనా గమనించి సమాజానికి ఉపయో గపడే వారిని విచ్ఛిన్నం చేయకూడదని, వారి కుటుంబం చిన్నాభిన్నం కాకుండా చూడాలని ఎమ్మెల్యే కోరారు.



# కాలిబూడిదైన అలసందలు(అలచెందలు)

గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 1(ప్రభాత ఉదయం)

గట్టు మండలం తప్పెట్లమోర్సు గ్రామానికి చెందిన వాకిటి వెంకటన్న అనే రైతు సాగు చేసిన అలసందల రాశిని పొలంలో ఆరబెట్టారు. శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అలసందల రాశికి నిప్పటించారు. దీంతో రైతు పండించిన పంట కాలిబూడిద కావడంతో రైతు కన్నీరుమున్నీరయ్యారు. అందాజ 20 క్వింటాళ్ల అలసందలు కాలిపోవడం రైతు రూ. 1,50,000 నష్టం వాటిలిందని, ప్రతి రైతు తను పండించిన పంటను అడవి లో పెట్టుకుంటారు , భవిష్యత్ లో తమ పంటకు ఎలా కాపాడుకోవాలో అని రైతులు అందరూ ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి సంఘటనలు పునారుత్వం కాకుండా ఉండాలి అంటే నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అని రైతులు కోరారు



జీడి నర్సింహ భౌతిక దేహానికి నివాళి అర్పిస్తున్న పల్లా సుందర్ రాంరెడ్డి..

# జీడీ నర్సింహ్మ మృత దేహానికి నివాళి అరిపించిన బిఆర్ఎస్, కాంగ్రెస్, సిపిఐ, ఎంఆర్పిఎస్

సిపిఐ మండల కార్యదర్శి జీడీ ఎల్లయ్య తమ్ముడు నర్సింహ్మ

జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 01 (ప్రభాత ఉదయం)

జిల్లా లోని దేవరుప్పుల మండలం, కడవెండి గ్రామానికి చెందిన జీడి నర్సింహ్మ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం హైదరాబాద్ లో నిమ్స్ మరణించగా ఆదివారం నర్సింహ్మ ఇంటి వద్ద మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులు అరిపించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, ఎంఆర్పిఎస్ నాయకులు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందర్ రామ్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు బస్వ మల్లేశం, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి కోతి ప్రవీణ్, వంగ అర్జున్, సుడిగెల హనుమంతు, పాము మోహన్, కడవెండి సర్పంచ్ భాషిపాక రాములు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పుల సురేష్ బాబు, రెడ్డిరాజుల రమేష్, మండల యూత్ అధ్యక్షులు పులిగిల్ల వెంకన్న, కడవెండి వార్డు సభ్యులు మారసాని శ్రీనివాస్, భాషిపాక కుమారస్వామి, సీనియర్ నాయకులు పంతం అచ్చయ్య, పసునూరి సుధాకర్, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నర్సింహ, సిపిఐ జిల్లా నాయకులు బిల్లా తిరుపతి రెడ్డి, సోప్పరి సోమయ్య, బెజగం ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు

కూకట్ పల్లి, మార్చి 1 (ప్రభాత ఉదయం)

కూకట్ పల్లి నియోజకవర్గం, బోయిన్ పల్లి డివిజన్ కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎన్ శివానంద్ ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ పార్టీ ప్రజల్లో నమ్మకం కోల్పోవడం, అలాగే ఆ పార్టీలో అంతర్గత కలహాలు పెరిగి అనిశ్చితి నెలకొనడంతో సరైన నాయకత్వం లేకపోవడం వల్ల నాయకులకు కార్యకర్తలకు రాజకీయ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడం వల్ల దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ రోజురోజుకూ బలపడుతుండడం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల హృదయాలను గెలుచుకోవడం అలాగే జరుగుతున్న ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడుతుండడం చూసి పార్టీకి ఆకర్షితులై భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం అహర్నిశలు పని చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజల కోసం మరిన్ని అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఇప్పటికే దేశంలోనే తెలంగాణ రాష్ట్రం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు పరచడంలో మొదటి స్థానంలో ఉందని ఆయన ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, నాగిరెడ్డి, దండు గల యాదగిరి, శేరి సతీష్ రెడ్డి, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, రమేష్,రాజేందర్ ,అస్లాం, అశోక్ ,మల్లికార్జున, శ్రీరాములు,లక్ష్మయ్య, మేకల రమేష్ ,కుక్కల రమేష్, పుష్ప రెడ్డి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యు ఐ నాయకుడు గొల్ల జాన్

కూకట్ పల్లి, మార్చి 1 (ప్రభాత ఉదయం)

భారత జాతీయ కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి విభాగం నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా నూతన జాతీయ అధ్యక్షులు వినోద్ జాఖర్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ కోఆర్డినేటర్ మన్నె జీవన్, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ధన్, సంయుక్త కార్యదర్శి కుందన్ యాదవ్, గద్వాల అధ్యక్షుడు వెంకటేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు రిత్విక్ రెడ్డి, సాయి కిరణ్, విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా గొల్ల జాన్ మాట్లాడుతూ విద్యార్థుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నటువంటి ఎన్ ఎస్ యు ఐ జాతీయ అధ్యక్షులుగా వినోద్ జాఖర్ ని ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాబోవు రోజుల్లో మరింత విస్తృతంగా జాతీయ స్థాయి నుండి, గ్రామస్థాయి వరకు ఎన్ ఎస్ యు ఐ నీ బలోపేతం చేయడానికి వారికి అన్ని విధాలుగా తెలంగాణ నుండి అండగా ఉంటామని తెలియజేశారు. మీ నాయకత్వంలో జాతీయస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ మరింత బలోపేతం కావాలని, తెలంగాణలో గ్రామస్థాయిలో ఎన్ ఎస్ యు ఐ ని బలోపేతం చేసి రాహుల్ గాంధీ ని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు పోవాలని తెలిపారు.

# పాలు కొనుగోలు చేయాలని బచ్చన్నపేట ప్రధాన చౌరస్తాలో... కొన్నె పాడి రైతుల ధర్నా

## కొన్నే గ్రామం పై పక్షపాతం ఎందుకు... విజయ డైరీ వినియోగదారుల ఆవేదన

జనగామ జిల్లా ప్రతినిధి , మార్చి 01 (ప్రభాత ఉదయం)

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని కొన్నే గ్రామ రైతులపై విజయ డైరీ పక్షపాతం ఎందుకని గ్రామ విజయ డైరీ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్, మాజీ చైర్మన్ ఎలికట్ శ్రీనివాస్ గౌడ్ లు అన్నారు. జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో, మండలం లోని కొన్నె గ్రామ పాడి రైతులు ఆదివారం ధర్నా చేశారు. సుమారు రెండు మూడు గంటల పాటుగా సాగిన ధర్నాలో గ్రామ విజయ డైరీ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్ మాట్లాడుతూ... కొన్నె గ్రామం నుండి జనగామ కు పాలు తరలించడం వల్ల రైతులు అన్ని రకాల సమస్యలకు గురికావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగు గంటలకే లేచి పాలు తీసుకురావడం, ప్యాట్ తక్కువ రావడం, బిల్లులు సకాలంలో రాకపోవడం వల్ల, ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఎన్నిసార్లు ఈ విషయంపై మేనేజర్, డిడి సూపర్వైజర్, బీఎంసీ చైర్మన్ కు, చెప్పిన సమస్య పరిష్కారానికి మార్గం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రక్కన ఉన్న జిల్లాల నుండి పాలు కొనుగోలు చేస్తున్నారు. కానీ మా మండలం అయినా బచ్చన్నపేట మండల కేంద్రం కు ఉన్న పాల కేంద్రానికి మా పాలు ఎందుకు తీసుకోవడం లేదని మా గ్రామం అంటే



ధర్నా చేస్తున్న పాడి రైతులు

ఎందుకు చిన్న చూపు చూస్తున్నారని అన్నారు. దాదాపుగా 50 మంది రైతులు పాల్గొన్న ఈ ధర్నా సుమారు గంట రెండు మూడు గంటల సమయం కొనసాగింది. అనంతరం బీఎంసీ చైర్మన్ జోగి రెడ్డి, సూపర్వైజర్ నర్ర శ్రీనివాస్ రెడ్డి వచ్చి డిడి తో మాట్లాడడంతో రైతులకు రేపటినుండి పాలు బచ్చన్నపేట కేంద్రంకు కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడంతో... ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ గ్రామ చైర్మన్ గుత్తి సంపత్ కుమార్, మాజీ చైర్మన్ ఎలీకట్టే శ్రీనివాస్ గౌడ్, డైరెక్టర్లు మేకల స్వామి, చెరుకు మల్లారెడ్డి, మల్గా సురేష్, పసుల విఠల్, చేర వేణు, చల్ల రాజు, కలకుంట్ల కృష్ణ, పిట్టల కనకయ్య, శివకుమార్, గుత్తి సిద్ధిరాములు, మల్గ నాగరాజు, చెరకు శ్రీనివాస్ రెడ్డి, యాట నాగరాజు, జూకంటి సురేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలపై బస్తీ బాటలో ఎర్రబెల్లి సతీష్ రావు

కూకట్ పల్లి,మార్చి 1 (ప్రభాత ఉదయం)

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శేరిలింగంపల్లి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు ఆల్విన్ ఫేస్ వన్, వాంబే కాలనీ లో స్థానిక ప్రజలతో కలిసి ఎర్రబెల్లి సతీష్ రావు, అనిల్ రెడ్డి పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ ఈ వాంబే కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా ఈ డ్రైనేజీ వెవస్థ సరిగ్గా లేక డ్రైనేజీ నీళ్లు మరియు మంజీరా నీళ్లు రోడ్ల మీద పొంగి పొర్లుతుండడంతో ప్రజలు విష జ్వరాలతో అనారోగ్యాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కావున ఇప్పటికైనా సమందితగా అధికారులు తక్షణమే స్పందించి సమస్యలని పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము. లేకపోతే మేమే స్వయంగా ప్రజలతో కలిసి సిఎంసి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నాకి కూర్చుంటాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, ఈ ఎస్ ఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వసంతనగర్ డివిజన్, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం





**మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ముందుంటుంది**

**సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడం అభినందనీయం**

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్**

**కూకట్ పల్లి, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

మనిషి కనీస అవసరాలు అయిన తాగునీరు, విద్యుత్తు, రహదారులు వంటి మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్పష్టం చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, వసంతనగర్ డివిజన్‌లోని ధర్మారెడ్డి కాలనీ ఫేజ్-2లో ఆదివారం ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. వసంతనగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు మాకినేని యాకనారాయణ (వినోద్) తన సొంత నిధులతో కాలనీ పార్కులో బెంచీలను ఏర్పాటు చేయడంతో పాటు, బాక్స్ క్రికెట్ గ్రౌండ్ నిర్మాణానికి తన వంతు సహకారాన్ని అందించారు. కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం కాలనీ పార్కులో ఏర్పాటు చేసిన సభలో కాలనీ వాసులు తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధికి నిరంతరం తోడ్పాటునందిస్తున్న బండి రమేష్ ని మాకినేని యాకనారాయణ (వినోద్)ని కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ ధర్మారెడ్డి కాలనీలో నీటి సమస్యపై స్పందన కాలనీ పార్క్‌లో తాగునీటి సౌకర్యం లేకపోవడంతో వాకింగ్‌కు వచ్చే వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను శ్రద్ధగా విన్న రమేష్, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. ట్రాఫిక్ సమస్యలపై కీలక ప్రకటనలు కూకట్ పల్లి నియోజకవర్గంలో ప్రధానంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని రమేష్ పేర్కొన్నారు. దీనికి శాశ్వత పరిష్కారం కోసం మూసాపేట వై జంక్షన్ వద్ద రూ.180 కోట్ల వ్యయంతో వంతెన నిర్మాణం చేపట్టే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే జేఎన్టీయూ చౌరస్తా వద్ద ఫ్లైఓవర్ నిర్మాణంపై అధికారులు చర్చలు జరుపుతున్నారని వెల్లడించారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే ట్రాఫిక్ సమస్యకు గణనీయమైన ఉపశమనం కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని రమేష్ తెలిపారు. కూకట్ పల్లి లో ఇంటర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటు కోసం స్థల పరిశీలన జరుగుతోందని చెప్పారు. యువతకు సమీపంలోనే నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే కెపిహెచ్బి కాలనీలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. ఈ ఆసుపత్రి పూర్తి అయితే పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

**ప్రజలతో నేరుగా మమేకం**

ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడమే లక్ష్యంగా కాలనీల్లో పర్యటనలు కొనసాగిస్తున్నామని రమేష్ పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ప్రవీణ్, వినోద్, రంగమోహన్ రావు, భాను ప్రకాష్, రజిత, పిడికిడి గోపాల్ చౌదరి, శివ చౌదరి, ధర్మారెడ్డి కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్త ఎస్.ఎస్. కాలనీ పెద్దలు సంపత్ రెడ్డి, కాలనీ వాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి 'గులాబీ'కి గ్రహణం!

## దారిచూపే నాథుడే లేక తలకిందులైన కారు రాజకీయం.. డీలపడిన కార్యకర్తలు

**శేరిలింగంపల్లి, మార్చి 1 (ప్రభాత ఉదయం):**

ఒకప్పుడు బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇప్పుడు నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడుతోంది. హైదరాబాద్ మహానగరంలో అత్యంత కీలకమైన, ఆర్థికంగా బలీయమైన ఈ నియోజకవర్గం మొన్నటి వరకు అజేయమైన దుర్గంగా వెలుగొందింది. కానీ అధికారం కోల్పోవడమే ఆలస్యం.. ఇక్కడ రాజకీయ చిత్రం పూర్తిగా తలకిందులైంది. వరుస విజయాలతో దూసుకుపోయిన 'కారు' ఇప్పుడు ఇంజిన్ ఫెయిలై, స్టీరింగ్ విరిగి రోడ్డు పక్కన ఆగిపోయిన చందంగా మారింది.

**గాంధీ వెళ్ళిపోవడంతో కోలుకోలేని దెబ్బ**

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ తరపున హ్యాట్రిక్ విజయం సాధించిన ఆరెకపూడి గాంధీ, ఎన్నికల అనంతరం అనూహ్యంగా కాంగ్రెస్ గూటికి చేరడం పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలింది. కేవలం ఎమ్మెల్యే మాత్రమే కాదు, ఆయనతో పాటు మెజారిటీ కార్పొరేటర్లు, ముఖ్య అనుచరులు కూడా పార్టీని వీడారు. బీఆర్ఎస్ అధిష్టానాన్ని నమ్మి, బి-ఫామ్ పై గెలిచిన తర్వాత ఇలా పార్టీని ఖాళీ చేయడం కేడర్‌ను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. నిన్నటి వరకు 'జై తెలంగాణ' అన్న గొంతులే ఇప్పుడు 'హస్తం' నినాదాలు చేస్తుంటే, క్షేత్రస్థాయి కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో పడిపోయారు.

**అనాథలైన ద్వితీయ శ్రేణి కార్యకర్తలు**

సాధారణంగా ఒక పెద్ద నాయకుడు వెళ్తే రెండో అంచె నాయకత్వం పార్టీని నిలబెడుతుంది. కానీ శేరిలింగంపల్లిలో పరిస్థితి దారుణంగా ఉంది. ఎమ్మెల్యేతో పాటు డివిజన్ స్థాయి నాయకులు కూడా క్యూ కట్టడంతో, జెండా పట్టుకుని నడిపించే నాథుడే కరువయ్యాడు. అభివృద్ధి పేరుతో



మాజీ కార్పొరేటర్ సాయి బాబా .

కార్పొరేటర్లు జంపింగ్ చేయడంతో పార్టీ యంత్రాంగం కుప్పకూలింది. పదేళ్లుగా పార్టీ కోసం కొట్లాడిన కరడుగట్టిన కార్యకర్తలు ఇప్పుడు తమ సమస్యలు చెప్పుకోవడానికి ఎవరి దగ్గరికి వెళ్లాలో తెలియక అయోమయంలో ఉన్నారు.

**ఇన్‌ఛార్జ్ లేని ఇల్లు.. అయోమయంలో కేడర్**

ఏ రాజకీయ పార్టీకైనా సంక్షోభ సమయంలో దిశానిర్దేశం చేసే 'కెప్టెన్' కావాలి. కానీ శేరిలింగంపల్లి బీఆర్ఎస్‌కు పూర్తిస్థాయి ఇన్‌ఛార్జ్ లేకపోవడం ప్రధాన శాపంగా మారింది. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు తాత్కాలిక బాధ్యతలు అప్పగించినప్పటికీ, ఆయన పూర్తి సమయం కేటాయించలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన గళం విప్పాలని ఉన్నా, నడిపించే నాయకుడు లేక కార్యకర్తలు డీలపడుతున్నారు. ఈ మధ్య కాలంలో చాలామంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ఉత్సాహం చేస్తున్నప్పటికీ దానికి సరే నాయకత్వం లేకపోవడం వల్ల ప్రతి జాయిన్నింగ్ కి తెలంగాణ భవన్ కి వెళ్లాల్సి వస్తుంది. దానికి తోడు ఉన్న నలుగురు నాయకులు మధ్య సమన్వయం లేకపోవడం వల్ల పార్టీకి మరింత నష్టం వాటిలో ప్రమాదం ఏర్పడింది. అధిష్టానం ఇన్చార్జి విషయంలో శ్రద్ధ తీసుకొని ఎవరికో ఒకరికి బాధ్యతలు అప్పగిస్తే బాగుంటుందని కార్యకర్త అభిప్రాయపడుతున్నారు.

**సాయిబాబా వైపు చూస్తున్న కార్యకర్తలు?**

గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ సాయిబాబా పార్టీ కార్యక్రమాలను తన శక్తిమేర నడిపిస్తున్నప్పటికీ, అధిష్టానం నుండి అధికారికంగా పూర్తిస్థాయి సహకారం, స్పష్టత లేకపోవడం ఇబ్బందిగా మారింది. మరో ఐదారు నెలల్లో గ్రేటర్ ఎన్నికలు వచ్చే అవకాశం ఉండటంతో, వెంటనే సాయిబాబాను లేదా మరొకరిని ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించాలని కేడర్ కోరుతోంది. కేటీఆర్ లేదా హరీష్ రావు వంటి అగ్ర నేతలు నేరుగా నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశమై భరోసా కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ముగింపు..**

శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పరిస్థితి ప్రస్తుతం 'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కబెట్టుకున్న' నాయకుల వల్ల చీకటిగా మారింది. కానీ కేడర్ ఇంకా బలంగానే ఉంది. వారికి కావాల్సిందల్లా ఒక సమర్థవంతమైన నాయకత్వం మాత్రమే. మరి గులాబీ జెండా ఇక్కడ మళ్ళీ రెపరెపలాడుతుందో లేదో కాలమే సమాధానం చెప్పాలి.



భరోసా సెంటర్ ను ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి

## భరోసా కేంద్రాన్ని ప్రారంభించిన డి జి పి శివధర్ రెడ్డి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 01(ప్రభాత ఉదయం):**

జనగామ ఏసీపీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్ ను ఆదివారం సాయంత్రం డిజిపి శివధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన డీజీపీ, వరంగల్ సి.పి కి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.




మాదిగ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

## దేవరుప్పులలో మాదిగ అమరవీరులకు ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళి

**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 01(ప్రభాత ఉదయం):**

జిల్లా లోని దేవరుప్పుల మండల కేంద్రం లో మంద కృష్ణ నాయకత్వంలో ఎన్నో పోరాటాలలో జాతికి 100 తరాల భవిష్యత్తుని అందించడం కోసం ముందుండి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసి అసువులు బాసిన మాదిగ అమరవీరులకు ఆదివారం ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పడమటింటి నరసింహ మాదిగ పాల్గొని మాదిగ అమరవీరుల ఫ్లెక్సీ కి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు కొంగరి రాములు మాదిగ, జోగు యాదగిరి మాదిగ, జోగు సుదర్శన్ మాదిగ, జోగు నవీన్ మాదిగ, జోగు మధుసూదన్ మాదిగ, జోగు కిరణ్ కుమార్ మాదిగ, చింత ప్రసాద్ మాదిగ, బాకీ ముఖేష్ మాదిగ, చింత కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.



## శుభకార్యంలో పాల్గొన్న సీనియర్ నాయకులు ఏం భీమ్ రెడ్డి

**కొత్తకోట, మార్చి 1(ప్రభాత ఉదయం)**

మధనపురం మండలం అజ్జకోల్లు గ్రామంలో సాక్షి విలేఖరి మండ్లపాండు కూతురు పుట్టుచీర కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు మూలమల్ల భీంరెడ్డి, అజ్జకోల్లు మాజీ సర్పంచ్ కుర్వ బుచ్చన్న,బ్రహ్మయ్య చారి తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సృజనాత్మకత, సమయస్ఫూర్తి, వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకోవాలి: జిల్లా విద్యాధికారిని విజయలక్ష్మీ




**గద్వాల జిల్లా ప్రతినిధి, మార్చి 1 (ప్రభాత ఉదయం)**

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానంతో మాత్రమే కాకుండా సృజనాత్మకత, సమయస్ఫూర్తి, వివేకంతో కూడిన ఆలోచనలను అలవర్చుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయలక్ష్మీ పేర్కొన్నారుగద్వాలలోని విశ్వం అక్షర కాంసెప్ట్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... విద్యతో పాటు చిన్నతనం నుంచే విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని, అలాంటప్పుడే రానున్న రోజులలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని స్పష్టం చేశారు.ప్రస్తుత డిజిటల్ రంగంలో విద్యార్థులు డిజిటల్ విద్యతో సాంకేతికతో పోటీ పడేలా విద్యార్థులను తీర్చిదిద్దేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో సైన్స్, మ్యాథ్స్ వివిధ అంశాలపై ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించారు. అంతకు ముందు పాఠశాల యాజమాన్యంతో కలిసి డీఈఓ విజయలక్ష్మీ జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. విద్యార్థుల ప్రతిభను తల్లిదండ్రులు, అతిథులు హర్షాతిరేకాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ ఆర్టీఓ రమేష్, ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ గౌరవా అధ్యక్షులు బీచుపల్లి, జిల్లా అధ్యక్షులు బాలునాయుడు, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రీజినల్ డైరెక్టర్ యూనిస్, పాఠశాల కరస్పాండెంట్ పత్తి శ్రీధర్, ప్రిన్సిపల్ రత్నం, విశ్వం విద్యా సంస్థల అధినేతలు పత్తి విశ్వనాథం సూర్యప్రభ, శ్రీహరి, వివిధ పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608